
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శుక్రవారం 29 మార్చ్ 2024

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయ్యాలి

- ఎన్నికల వ్యయ నియంత్రణతో న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగేలా చర్యలు.
- ఎంఫోర్స్మెంట్, గ్రీవెన్స్ కమిటీ, సమన్వయ సమావేశం
- జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు , జిల్లా ఎస్పీ రూపేష్.

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో జిల్లాలోని ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ నియంత్రణ, ఎంన్ఫోర్స్మెంట్ కమిటీ, గ్రీవెన్స్ కమిటీ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,ఎస్పీ రూపేష్ లు మాట్లాడారు.ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం, ప్రలోభాలు , జప్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాలను నియంత్రించ డానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టిలలో పట్టుబడిన నగదుకు రసీదు అందించి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అందజేయాలన్నారు. చెక్ పోస్టుల్లో అన్ని రకాల వాహనాల తనిఖీలు చేయాలన్నారు. తనిఖీల సందర్భంలో నియమ నిబంధనలు పాటించాలన్నారు. బార్డర్ చెక్పోస్టుల్లో తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణ 24 గంటలు ఉండాలన్నారు. అభ్యర్థులు సువిధ యాప్ లో అన్ని అనుమతులు పొందవచ్చని తెలిపారు.

వివరాలు 2లో






## పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున, ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికలు నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికముగా రద్దు చేయడం జరిగిందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## సాంకేతిక నైపుణ్యాల మెరుగుల...
## టిఈఎక్స్ఎల్‌తో గీతం అవగాహన





వివరాలు 2లో

## కస్తూర్బా పాఠశాలలో యుక్తవయసు బాలికల
# కోసం వాయిస్ ఫర్ గర్ల్స్ శిబిరం



డిడబ్ల్యూఓ లలిత కుమారి

వివరాలు 2లో



## సీఎంఆర్‌ను త్వరిత గతిన పూర్తి చేయాలి

శ్రీ సత్య సాయి రైస్ మిల్, శ్రీధర్ ఇండస్ట్రీస్ కుల్చారంలో ఆకస్మిక తనిఖీ
– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



వివరాలు 3లో

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలి

సిపి అనురాధ



వివరాలు 4లో

# సాంకేతిక నైపుణ్యాల మెరుగుల

# బీఈఎక్స్ఎల్‌తో గీతం అవగాహన



మొదటిపేజీ తరువాయి...

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి గాను బీఈఎక్స్ఎల్ ఇండియా కన్సల్టింగ్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం అవగాహన ఒప్పందం చేసుకుని, తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అధికారికంగా ప్రకటించాయి. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్. ప్రొఫెసర్ సి.ఆర్.శాల సమక్షంలో ఈ అవగాహన కుదిరింది.గీతం-బీఈఎక్స్ ఎల్ మధ్య సహకారం భారతీయ నిర్మాణ పరిశ్రమలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారించడమే గాక, సామర్థ్యాన్ని పెంచడం, జాప్యం లేదా న్యాయాలను తగ్గించడంపై దృష్టి సారించింది. బీఈఎక్స్ఎల్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్ ల సూట్ ను ఉపయోగించి ఓపెన్ బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (బీఐఎం), ఇంటిగ్రేటెడ్ బీఐఎం వినియోగాన్ని ప్రోత్సహించడం, గీతం విద్యార్థులకు అవసరమైన డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ శిక్షణ అందించడం, అధునాతన బీఐఎం మేనేజ్మెంట్ టెక్నిక్ లో పరిశోధనను ప్రోత్సహించడం ఈ ఎంవోయూ లక్ష్యం. ఇందులో భాగంగా, స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'బీఈఎక్స్ ఎల్ మేనేజర్ ను ఉపయోగించి నిర్మాణ నిర్వహణ కోసం ఇంటిగ్రేటెడ్ 5డీ బీబీఎం' పేరిట, ఆ సంస్థ సీనియర్ కన్సల్టెంట్ మన్సూర్ అహ్మద్ ఆతిథ్య ఉపన్యాసం చేశారు. నిర్మాణ పరిశ్రమలో బీఐఎం ప్రాముఖ్యత, పరిశ్రమ భవిష్యత్తు కోసం. దాని వినియోగం వంటి అంశాలను ఆయన వివరించారు. బీఐఎంను వినియోగించే విధానం, తద్వారా ఒనగూరే ప్రయోజనాలను అదే సంస్థ కన్సల్టెంట్ జి.సుప్రియ విద్యార్థులకు ప్రయోగాత్మకంగా చేసి చూపారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్, అఖిలేష్ అతిథులను స్వాగతించి, జ్ఞాపికలతో సత్కరించగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ సునీల్ నందిపాటి వందన సమర్పణ చేశారు.

ఈ అవగాహన పరిశ్రమ-విద్యా సంస్థ మధ్య సహకారాన్ని పెంపొందించడమే గాక, నిర్మాణ రంగ అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక నైపుణ్యాలు, జ్ఞానంతో విద్యార్థులను ప్రోత్సహించే వీలు కల్పిస్తోంది.

# కస్తూర్బా పాఠశాలలో యుక్తవయసు

# బాలికల కోసం వాయిస్ ఫర్ గర్ల్స్ శిబిరం

## డిడబ్ల్యూఓ లలిత కుమారి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాలమేరకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని 10 కేజీబీవీ కస్తూర్బా పాఠశాలలో బాలికలకు వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమాన్ని ఈనెల 9 నుంచి 28 వరకు నిర్వహించడం జరిగిందని డి డబ్ల్యూ లలిత కుమారి ఒక



సవాళ్ళను అధిగమించడానికి



ప్రకటనలో తెలిపారు .ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కి చెందిన ఎన్జీవో వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రస్తుతం 10 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో 10 రోజులపాటు వాయిస్ ఫర్ గర్ల్స్ క్యాంప్ ని , మొదటి దశ పరిచయన్ని నిర్వహించడం జరిగింది. శిబిరంలో బాలికలు యుక్త వయసు, ఋతుక్రమ ఆరోగ్యం, ప్రాథమిక హక్కులు మరియు హింస గురించి తెలపడంజరిగిందన్నారు . సంస్కృతి మరియు సమాజం నిర్దేశించినట్లుగా బలం అందం మరియు లింగం యొక్క ప్రమాణాలను ఆత్మ పరిశీలన చేసుకోవడానికి వారిని ప్రోత్సహిస్తోంది . వారు మరియు వివాదాలను పరిష్కరించడానికి సులభమైన మార్గాల గురించి ఆలోచిస్తారు.10 రోజుల కార్యకలాప ఆధారిత శిబిరం వినోద భరితమైన శక్తినిచ్చేవి మరియు కార్యకలాపాలతో నిండిపోయింది విద్యార్థులు తమ గురించి వారి శరీరం గురించి, తమ కోసం ఎదురుచూస్తున్న భవిష్యత్తు గురించి మరింత నమ్మకంగా శిబిరంలో నేర్చుకుంటున్నారు. , ఈ కార్యక్రమాలను జి సి డి ఓ మాధవి ,జిల్లా సమన్వయ కర్త పల్లవి పర్యవేక్షిస్తున్నారు ఆధ్వర్యంలో జరుగుతున్నాయని తెలిపారు

# జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

: ఏస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్.



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఏప్రిల్ 3, 4 తేదీలలో జరిగే ఎస్ ఎఫ్ ఐ జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్స్ ను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అవరణలో గురువారం రోజున ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంమే ధ్యేయంగా పని చేస్తున్నా ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం గత సంవత్సరం నుండి నేటి వరకు విద్యారంగ సమస్యల పోరాటాలపైన సమీక్షా నిర్వహించి భవిష్యత్తు పోరాటాలకు నాంది పలకడం కోసం ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం వలె విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తుందని మండి పడ్డారు .పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. సంక్షేమ హాస్టల్ లలో చదువుతున్న విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ ఛార్జిలను గత ప్రభుత్వం పెంచుతున్నామని జీ. ఓ ఇచ్చినా కూడా గత ప్రభుత్వం అమలు చేయాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేయడం లేదని కనీసం విద్యార్థులకు విడుదల చేయాల్సిన పెండింగ్ బకాయిలు కూడా విడుదల చేయడం లేదని వారు అన్నారు. కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలను మూసి వేసి ప్రైవేట్ యూనివర్సిటీ లకు ఆజ్యం పోసిందని అన్నారు. ముమ్మాటికీ పేద ప్రజలకు విద్యను దూరం చేయడమే నని దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీ లను మూసి వేసి ప్రైవేట్ కు అప్పజెప్పే పనిలో ఉందని విమర్శించారు .రానున్న రోజుల్లో విద్యార్థిలోకం పోరాటాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండంసంజీవ్ నాయకులు వేణు ,రవి,ఆకాంక్ష, యశ్వంత్ అభిషేక్ వంశీ అనుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయ్యాలి

మొదటిపేజీ తరువాయి...

ఎన్నికల్లో రాజకీయ నాయకుల ఖర్చు 90 లక్షలకు మించ రాదన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు నిర్వహించే రోడ్ షోలు ఫంక్షన్లలో భోజనాలు ఖర్చు లను ఎఫ్ ఎస్ టి టీములు రికార్డు చేయాలన్నారు. రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్ ప్రచారాలు నిలిపివేయాలని ఆదేశించారు. రిటర్నింగ్ అధికారి అనుమతితో రాజకీయ పార్టీల అభ్యర్థులు ఖర్చుల వివరాలు అకౌంటింగ్ టీం అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇతరత్రా ఖర్చుల పైన ఎస్ ఎస్ టి , ఎఫ్ ఎస్ సి టీం లో చెకింగ్ పై దృష్టి సారించాలన్నారు. నేషనల్ హైవే 65 పై చెకింగ్ పాయింట్స్ వద్ద ప్రాపర్ గా అన్ని వాహనాలను చెక్ చేయాలని అధికారులను ఆదేశించారు.సి విజిల్ యాప్ 1950 గురించి ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. సివిజిల్ యాప్ లో వచ్చే ఫిర్యాదులపై 100 నిమిషాల్లో పరిష్కరించాలన్నారు . లక్ష రూపాయలకు మించి జరిగిన లావాదేవీల వివరాలు అందించాలని ఎల్డీఎం కు ఆదేశించారు. సీజ్ చేసిన నగదు వివరాలు ఈ ఎస్ ఎం ఎస్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులకు పోస్టర్ బ్యాలెట్ ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. చెక్పోస్టుల్లో జరిగే తనిఖీల్లో రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లేవారు తగిన ఆధారాలు చూపించాలన్నారు. జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ తనిఖీల సమయంలో చెక్పోస్టులవద్ద ప్రజలను భయభ్రాంతులకు గురి చేయకుండా తగిన సూచనలు చేయాలని తనిఖీల్లో పట్టుబడ్డ నగదుకు రసీదు అందించాలని తెలిపారు . రాజకీయ నాయకులకు సంబంధించిన నగదు తరలింపు పై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించి నగదు పట్టుబడితే ఎఫ్ఐఆర్ బుక్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రచార వాహనాల కు అనుమతి పత్రాలను పరిశీలించాలన్నారు వాహనాల నెంబర్లు పరిశీలించాలి. ప్రచారాల్లో డీజే లు పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి దాన్యం తీసుకొని వచ్చే వాహనాలను తనిఖీ చేయాలన్నారు. మన రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు వాహనాలకు అనుమతులు ఉన్నాయన్నారు సోషల్ మీడియాలో వచ్చే రూమర్స్ పై 24 గంటల్లో వివరణ ఇవ్వాలని, ఎంక్వైరీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆర్డీవోలు ఎక్సైజ్ ఫారెస్ట్ సకల సిబ్బంది ఏ ఆర్ ఓ లు , నోడల్ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ , మాధురి , డి ఆర్ ఓ పద్మజారాణి ,జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డి ఎఫ్ ఓ శ్రీధర్ ,ఎల్ డి ఏం గోపాల్ , ఏ ఆర్ ఓ లు, ఆర్ టి ఓ అధికారులు ,ఎక్సైజ్ అధికారులు, అటవీశాఖ అధికారులు , ,ఎన్నికల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

## – 12 తులాల నగలు రికవరీ, కారు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం





తూప్రాన్: మేజర్ న్యూస్ నెలరోజుల క్రితం తూప్రాన్ ఆర్టీసి బస్టాండులో బస్సుకోసం ఎదురుచూస్తున్న మహిళా బ్యాగులో నుంచి 12.5 తులాల బంగారు ఆభరణాలను దోచుకెళ్లిన మహారాష్ట్ర కు చెందిన 5గురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను సీసీ పుటేజీ ఆధారంగా తూప్రాన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకొని గురువారం అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ బాలస్వామి తూప్రాన్ లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ ముఠాలో ముగ్గురు మహిళలు,ఇద్దరు పురుషులు ఉన్నట్లు ఆయన తెలిపారు. వారి దగ్గర నుంచి 12.5 తులాల బంగారు ఆభరణాలను,కారును, ఆరు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం..గత ఫిబ్రవరి 27వ తేదీన తూప్రాన్ బస్టాండులో హైదరాబాద్ వెళ్ళడానికి ఎదురుచూస్తున్న ఉప్పల శ్వేత అనే మహిళ బ్యాగులో నుంచి 12.5 తులాల బంగారు నగలను దోచుకెళ్లారు. ఈ చోరీ పై సీ సీ పుటేజీ ఆధారంగా తూప్రాన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మహారాష్ట్ర కు వెళ్లి బీడ్ జిల్లాల్లోని మజాల్ గావ్, రుయ్ ప్రాంతాలకు చెందిన1. వైశాలి ఎలియాస్ సునీత (49), 2.ఆమె భర్త విజయ్ భీమ్ రావ్ సోలంకి (39),3. హీనా కరణ్ రహదే (21),4.ఆమె భర్త కరన్ సంతోష్ రహదే (24), 5.జయశ్రీ అంకుశ్ సోలంకి(32) అనే ఐదుగురు దొంగలను పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ బాలస్వామి వివరించారు. నిందితుల్లో వైశాలి,విజయ్ భీమ్ రావ్ అనే భార్య భర్తలకు సదాశివ పేట, షాద్ నగర్, చిత్తూర్ జిల్లా లోని తిరుమలలో జరిగిన పలు దొంగతనాల కేసులతో సంభందాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.చాకచక్యంగా దొంగలను పట్టుకొని చోరీ కేసును ఛేదించిన తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, సీ.ఐ క్రిష్ణ, ఎస్. ఐ శివానందం, ఐడీ పార్టీ కానిస్టేబుళ్లను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా కానిస్టేబుళ్లు గోవర్ధన్,నాగేంద్రబాబు,వెంకట్, సురేష్ లకు ఎస్పీ నగదు రివార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలతో దొంగతనాలు జరిగిన సందర్భాల్లో నేరస్తులను పట్టుకోవడం సులభతరం అవుతుందని, నేరాలు కూడా అదుపులో ఉంటాయని తెలిపారు.

# సీఏంఆర్‌ను త్వరిత గతిన పూర్తి చేయాలి

### శ్రీ సత్య సాయి రైస్ మిల్, శ్రీధర్ ఇండస్ట్రీస్ కుల్చారంలో ఆకస్మిక తనిఖీ

### – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



కొల్చారం సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన కొల్చారం లో గురువారం నాడు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శ్రీ సత్య సాయి ఇండస్ట్రీస్ రైస్ మిల్లు మరియు శ్రీధర్ రైస్ మిల్లు ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు, మిల్లర్లు బియ్యం డెలివేరి, యాసంగి రబి 2022-23 ధాన్యం వెనువెంటనే అప్పగిం చుట వానాకాలం ధాన్యం బియ్యం అప్పగించాలని మరియు టెండర్ పూర్తి అయిన యాసంగి రబి 2022-23 ధాన్యం వెనువెంటనే అప్ప గించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పౌరసరఫరాల శాఖ పనితీరు ఆదర్శనీయంగా ఉండాలని రబి 2021-22. ఖరీఫ్ 2021-22 ధాన్యం బియ్యం అప్పగింతలు పెండింగ్ ఉన్న మిల్లర్లు ఏప్రిల్ 30 తారీకు 2024 లోగా డెలివరి పూర్తి చేయాలని, అప్పటికి పెండింగ్ ఉన్న మిల్లర్ల పై కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేస్తామని హెచ్చరించారు. బియ్యం డెలివరి లో జిల్లాను ముందు వరుసలో నిలపాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మరావు, జిల్లా మేనేజర్, సివిల్ సప్లీస్ హరికృష్ణ, ప్రణిత ,సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో మహిళలు ఖాళీ బిందెలతో నీళ్ల కోసం కనబడితే అధికారులపై చర్యలు తప్పవు.
మిషన్ భగీరథ వాటర్ తప్పనిసరిగా ప్రతి గ్రామంలోని ప్రతి గడపకు అందాలి.
త్రాగునీటి సరఫరా లో ఏదైనా సమస్యలు ఉంటే, పైప్ లైన్ లీకేజీ ఉంటే త్వరితగతిన పరిష్కరించాలి,లేదా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలి.
మిషన్ భగీరథ నీటి సరఫరా పంపిణీ లో ప్రైవేట్ వ్యక్తుల ప్రాధాన్యం ఉండొద్దు, మిషన్ భగీరథ ఉద్యోగులు మాత్రమే నీటి సరఫరా పంపిణీ చేయాలి.

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి; వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.గురువారం జిల్లా కాలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని లో అందించే త్రాగు నీటి సరఫరా పై గూగుల్ మీట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళిక బద్దంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఇలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని అన్నారు. అన్ని గ్రామాలలో వెంటనే బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ చేయించాలని ఆదేశించారు. త్రాగు నీటిని వృధా కాకుండా గ్రామాలలో ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలతో అవగాహన కల్పించాలని అన్నారు. కార్యాచరణ ప్రణాళిక పై వారం లోగా నివేదికలు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని మండలాలు, హబిటేషన్స్ లో ఎక్కడైతే త్రాగు నీటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని అన్నారు.త్రాగు నీటి పైప్ లైన్ లేని ప్రదేశాలలో ట్యాంకర్ సహాయంతో నీటి సరఫరా అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఎంపిడిఓలు ముందే గ్రామాల వారిగా సమీక్షించుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.వేసవిలో గ్రామాలలో ఓహెచ్ఎస్ ట్యాంకులను శుభ్రంగా ఉంచి, వ్యాధులను నివారించుటకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లాలో ఎక్కడైనా మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేయడంలో ఇబ్బందులు ఎదురైతే స్థానికంగా నీటి సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, స్థానికంగా ఉన్న నీటి వనరులు, బోరు బావులను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగు నీటి పంపులు, బోరు బావుల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద త్రాగునీటి సరఫరా కోసం చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి గ్రామం, ప్రతి బస్తి, ప్రతి మున్సిపల్ వార్డులో త్రాగునీటి సరఫరా ప్రణాళికలు రూపొందించుకోవాలని, నీటి లీకేజీలను ఎప్పటికప్పుడు నియంత్రించేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు.త్రాగునీటి సరఫరా హెడ్ డిస్ట్రిబ్యూటర్ ఇంట్రా స్థాయిలో నీటి లెవల్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఏదైనా సమస్య అయితే సకాలంలో స్పందించి వాటిని త్వరగా పరిష్కరించేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్ (లోకల్ బాడీస్),సంబంధిత అధికారులు,ఎంపిడిఓ లు, ఎంపీవో లు,పంచాయతీ కార్యదర్శులు,మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31 తేదిన బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో మెగా రక్తదాన శిబిరం

## డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్



రాయికోడ్. సూర్య మేజర్ న్యూస్ నాల్కల్ మండలంలోని బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం రేజింతల్ శివారులో గల క్రీస్తు పురం పులిలోంక బెతేస్ద ప్రార్థన మందిరంలో ఈనెల 31 తేదీన అదివారం ఈస్టర్ పండుగ రోజున ఉదయం 10 గంటలకు మెగా రక్త దాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ తెలిపారు రక్తం అందక ప్రతిరోజు కొన్ని వందల మంది చనిపోవడం జరుగుతుంది కావున ఈయొక్క రక్త దాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని ఇచ్చి కొంతమంది ప్రాణాలైనా మనం కాపాడవచ్చని డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ తెలిపారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలి

## సిపి అనురాధ










సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో గురువారం రోజున జిల్లా పరిధిలోని చేర్యాల, మద్దూర్, కొమురవెల్లి పోలీస్ స్టేషన్లను సిపి అనురాధ సందర్శించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించవలసిన విధులు విధానాల గురించి అవగాహన కల్పినిచారు. హుస్నాబాద్ ఏసీపి సతీష్, చేర్యాల సిఐ శ్రీను,ఎస్ఐ దామోదర్, మద్దూర్ ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గురించి,నార్మల్ పోలింగ్ కేంద్రాల గురించి, అడిగి తెలుసుకుని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్య గురించి, పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చిన నుండి ఇప్పటి. వరకు బైండోవర్ కేసుల గురించి, నాన్ బెయిలబుల్ వారెంట్ ఎగ్జిక్యూటివ్, ప్రైవేట్ గన్ డిపాజిట్, సీజ్ చేసిన డబ్బులు, ఫ్లాగ్ మార్చ్, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహించాలని సూచించారు.(విపిఓ) విలేజ్ పోలీస్ ఆఫీసర్లకు అందరికీ బుక్స్ ఇవ్వడం జరిగింది. వారం రోజులలో సంబంధిత గ్రామాలకు చెందిన సమాచారాన్ని బుక్స్ లో పొందుపరచాలని తెలిపారు. రెండు మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించాలని గ్రామాలలో ఏం జరుగుతుంది అనే సమాచారాన్ని సేకరించాలని గ్రామంలో ఉన్న పెద్దలు యువకులతో కలిసి వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.గంజాయి ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా సంబంధిత విపిఓ ప్రత్యేక ఇన్ఫర్మేషన్ వ్యవస్థను రూపొందించుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల సమయంలో గోడవలను సృష్టించే వ్యక్తులను గుర్తించాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని. ముఖ్యంగా ఎన్నికల వేళ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ఏవరైనా పాల్పడితె వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్లను మభ్యపెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు.

# ఎంపీపీ పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక ఎంపీపీ ర్యాగల్ల సుగుణ పై అవిశ్వాస తీర్మానం నెగ్గింది. పాలనలో సమన్యాయం పాటించటం లేదని, నిధుల మంజూరులో పక్షపాతం చూపుతున్నారని తొమ్మిది మంది ఎంపీటీసీ సభ్యులు ఇటీవల ఆర్డీఓ బన్సీలాల్ కు ఫిర్యాదు చేశారు. గురువారం ఆర్టిఓ బన్సీలాల్ సమక్షంలో అవిశ్వాస పరీక్షను నిర్వహించగా మొత్తం 14 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా చింతల సాయిబాబా గౌడ్,మంచాల అనసూయ, పత్తి ఆంజనేయులు, గురజాడ బాలాజీ,పిల్లి శిరీష,ఆరుట్ల లక్ష్మీ,విరుపక ప్రణీత,యాదగిరి,శ్రీనివాస్ లు తొమ్మిది మంది హాజరై ఎంపీపీ వ్యతిరేకంగా ఓటేశారు.అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీవో బన్సీలాల్ ప్రకటించారు. కొత్త ఎంపీపీ ఎంపిక తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.ఈనెల 30 శనివారం నాడు వైస్ ఎంపీపీ పై అవిశ్వాస పరీక్ష ఉంటుందని తెలిపారు. అవిశ్వాస పరీక్ష తర్వాత బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ మంచాల అనసూయ మండల పార్టీ అధ్యక్షుడు వాసరీ లింగారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి సహకారంతో నిర్వహించామన్నారు ధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరడం గమనార్హం. ఈ సందర్భంగా ఎంపిటిసి అనసూయ మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడంతో బిఆర్ఎస్ నాయకులు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు.మిగతా ఎంపీటీసీ సభ్యులు కూడా త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆమె తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



సూర్య మేజర్ న్యూస్ : కొల్చారం మండలపరిదిలోని గత నాలుగు రోజుల నుంచి ఏడుపాయల టీ జంక్షన్ వద్ద ఉంటూ అడుక్కునేవాడు అయన రోజు సాయంత్రం టీ జంక్షన్ రోడ్డు పక్కన బస్టాండ్ దగ్గర మృతి చెంది ఉన్నాడు ఆయన దుస్తులు తెల్లని వెంట్రుకలు తెల్లను గడ్డం అంటి పై బ్లూ కలర్ షాట్ తెల్ల కలర్ బ్లూ కలర్ టీ షర్ట్ ఆఫ్ ఎర్రని బెడ్ షీట్ పువ్వులది తెల్లది బెడ్ షీటు మనిషి నల్లగా ఉండి లావుగా ఉన్నాడు ఎవరికి తెలిసిన ఎవరు గుర్తుపట్టిన యెడల కొల్చారం ఎస్ఐ 8712657919 కీ తెలుపగలరని మనవి ఘటన స్థలానికి కొల్చారం పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహ్మద్ గౌస్ తెలిపారు,

# శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయానికి నెమలికొండ వేణుమాధవ్ విరాళం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ శ్రీకృష్ణ నగర్ కాలనీలోని శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయానికి 1,16,000 నగదును అందజేసిన వేణుమాధవ్. శ్రీకృష్ణ నగర్ కాలనీలో నీ శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెమలికొండ వేణుమాధవ్ ఒక్క లక్ష ఒక వెయ్యి 116 రూపాయల ను ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో తాను భాగం పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆలయ అభివృద్ధికి నిరంతరంగా తనవంతుగా కృషి చేస్తానన్నారు. పంచముఖ హనుమాన్ దివ్య ఆశీస్సులు వేణుమాధవ్, కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన అఖ అనురాధ



మద్దూర్/మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను జిల్లా పోలీస్ కమిషనర్ సి పి అనురాధ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహించాలని సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు ప్రతి గ్రామాలలో పూర్తిస్థాయిలో విధులు నిర్వర్తించాలని తమకు సంబంధించిన గ్రామాలలో వారానికి రెండు లేదా మూడు రోజులు సందర్శించి గ్రామ సమాచారాన్ని సేకరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది వివరాలు మండల పరిధిలోని పోలింగ్ స్టేషన్లో వివరాలు అడిగి తెలుసుకున్నట్లు సిపి అనురాధ తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయో ఆ పోలింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించేందుకు అని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో గొడవలను సృష్టించే వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై నిగా పెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని సిడి ఫైల్స్ పరిశీల చేసి పాత నేరస్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. గత ఎన్నికల్లో నేరాలు చేసిన వ్యక్తుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తన పోలీస్ సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్, చేర్యాల సిఐ శీను, మద్దూర్ ఎస్సై యూనుస్ అహ్మద్ అలి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 29
మార్చ్ 2024

## డబ్బు సంచులతోనే వెంకట్రామిరెడ్డి బీఆర్ఎస్ టికెట్ కొన్నాడు

-ప్రతీ బూతులో సగానికి పైగా ఓట్లు మనకే రావాలి
-మెదక్ బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: డబ్బు సంచులతోనే బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఎంపీ టికెట్ ను కొనుక్కున్నాడని, ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీ మారెందుకు సిద్ధమైన ఎమ్మెల్యేలకు తల పది కోట్ల ఇచ్చి పార్టీ మారకుండా ఆపాడని మెదక్ బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు అన్నారు. గురువారం నారాయణరావుపేట మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు చేసినా మెదక్ లో ఎగిరేది బిజెపి జెండానేనని, గెలిచేది తానేనని అన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రోటోకాల్ పాటించకుండా తనను అవమానించిన మాజీ మంత్రి హరీశ్ రావు కు, ఆ పార్టీ నాయకులకు నేడు సిద్దిపేటలో అదే అవమానం జరుగుతుందని, కాంగ్రెస్ వాళ్లు ఆయన ను కాదని అభివృద్ది పనులకు కొబ్బరి కాయలు కొడుతున్నారని అన్నారు. మండలంలోని కార్యకర్తలు అందరూ బూతు స్థాయి నుండి కష్టపడి ప్రతి ఒక్కరిని కలుస్తూ బిజెపికి ఓటు వేసేలా ప్రచారం చేయాలని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజు 50 మందికి ఫోన్ ద్వారా ఓటు వేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం మండలంలోని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయనకు మద్దతు తెలిపారు. అంతకుముందు రూరల్ మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో పార్టీ ఆఫీస్ ను ఓపెన్ చేసి, కార్యకర్తలకు ఎన్నికలపై దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేష్ గౌడ్, బిజెవైఎం జిల్లా అద్యక్షుడు నీలం దినేష్, బిభీషన్ రెడ్డి, మండల అధ్యక్షుడు పోన్నాల బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలి

### ఆర్డబ్ల్యూఎస్ డీఈ విజయభాస్కర్



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని ఆర్ డబ్ల్యూఎస్ డీఈ విజయభాస్కర్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామకార్యదర్శులు, మిషన్ భగీరత వాటర్మెన్లకు తాగునీటి శాంపిల్స్ సేకరణపై అవగాహన కల్పించారు. ఆయా ట్యాంకుల నుండి మూడు రకాలుగా శాంపిల్స్ను సేకరించి, రికార్డులో పొందుపర్చాలన్నారు. క్లోరినేషన్ తప్పకుండా చేపట్టాలని, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామపంచాయితీలకు క్లోరోసిప్ పరికరాలను అందజేశారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఈ రమేష్, ల్యాబ్ సిబ్బంది రమేష్, పన్ఇన్స్పెక్టర్ కిషన్ తదితరులున్నారు.

## అన్నం పెట్టే రైతన్నలను ఆదుకోండి

- అధికారంలో ఉన్న కాంగ్రెస్ ...
- ప్రాజెక్టులు కట్టించిన బిఆర్ఎస్ బాధ్యత వహించాలి.
- మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు..




మేజర్ న్యూస్,నంగునూర్:- అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రాజెక్టులు కట్టించామని గొప్పలు చెప్పుకున్న బి ఆర్ఎస్ నేతలదేనని బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. గురువారం నంగునూరులో బిజెపి మండల స్థాయి కార్యకర్తలకు నిర్వహించిన సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్ష కోట్లు ఖర్చుపెట్టి కాలేశ్వరం నీళ్లు ఇస్తున్నామని చెప్పే నాయకులు నంగునూరు మండలంలోని చివరి గ్రామం వరకు నీళ్లు అందేలా చూడాలన్నారు. నియోజకవర్గంలోని చిత్త చివరి గ్రామాల్లో పోలాలు ఎండిపోయి రైతులు ఆందోళన గురవుతున్నారని తెలిపారు. మామ కెసిఆర్, అల్లుడు హరీశ్ రావుల సెంటిమెంట్ నంగునూరు మండలంలోని గ్రామాలకు సాగునీరు అందకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. గత10 సంవత్సరాల బంగారు తెలంగాణలో రైతుల పరిస్థితి అధ్వానంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టిసారించి రైతుల పంటలు ఎండకుండా చూడాల్సిన బాధ్యత వహించాలన్నారు. ప్రాజెక్టులు కట్టించామని చెప్తున్నా కేసీఆర్ హరీష్ రావులు చిల్లర పంచాయతీలు మానుకొని రైతన్నల కోసం ఆలోచించాలన్నారు. అభివృద్ధి లో అగ్రగామిగా నిలుపామని చెప్పుకునే హరీష్ రావు నియోజకవర్గం సిద్దిపేటలో అభివృద్ధి మేడిపండులాగా ఉందన్నారు.. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టడం ఖాయమని తద్వారా రైతులకు సమ న్యాయం జరుగుతుందని తెలిపారు. మండల బిజెపి అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు బైరి శంకర్, యాదమల్లు, రజనీకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మల్యాల రాజు రామచంద్ర రెడ్డి, నార్లపురం ఎల్లయ్య, కలకుంట్ల స్వామి, చిక్కుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలోకి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ అందోల్ నియోజక వర్గంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మూడు నెలల్లో వందల కోట్లు అభివృద్ధి చేయడం జరిగింది అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో గురువారం నాడు కలవడం జరిగింది రాయికోడ్ మండలంలోని నాగ్వార్ గ్రామం లో బిఆర్ఎస్ పార్టీలో నుంచి కాంగ్రెస్ పార్టీలో కలవడం జరిగింది చేరిన వారు అల్గిగే రవీందర్, పేద దొడ్డి ఏవన్, బ్యాగరీ లక్ష్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి అంజయ్య మరియు సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ మరియు కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో కలవడం జరిగింది వారికి పార్టీ కండువా కప్పి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజయ్య పార్టీలోకి ఆహ్వానించారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం..!

### హెల్ప్ ఏజ్ ఇండియా ప్రాజెక్ట్ ఇన్చార్జ్ ఎల్లబోయిన సాంబరాజు

పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ టెలి హెల్త్ ప్రాజెక్ట్ లో భాగంగా బుధవారం పటాన్ చెరు మండల పరిధి క్యాసారం గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరాలలో దాదాపు 100 మంది ప్రజలకు ఉచితంగా దంత వైద్య నిపుణులతో వైద్యం అందించడంతోపాటు దంత సంరక్షణలో సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా దంత వైద్యులు డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజుకు రెండుసార్లు ఉదయం,రాత్రి పడుకునే ముందు పళ్ళు శుభ్రం చేసుకోవాలని చెప్పారు. పళ్ళను అడ్డంగా కాకుండా పైకి కిందికి బ్రష్ ద్వారా శుభ్రం చేసుకోవాలని సూచించారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. పొగాకు వాడటం,మద్యం సేవించటం,బిస్కెట్లు, చాక్లెట్లు,ఐస్ క్రీములు, కూల్ డ్రింక్స్ లాంటి బయట ఫుడ్స్ తీసుకోవడం మానేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు డాక్టర్ల సలహాలు సూచనలు తప్పకుండా పాటించి దంత సంరక్షణ చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.హెల్ప్ ఏజ్ ఇండియా నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ దంత వైద్య శిబిరంలో క్యాసారం గ్రామ ప్రజలు పిచ్చకుంట్ల బాలమణి,పడ్ల జంగయ్య, ఉప్పరి సురేష్,షాజది బేగం,బుచ్చి గారి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.క్యాసారం గ్రామ పంచాయితీ సిబ్బంది,గ్రామ ఆరోగ్య కార్యకర్తలు గీతాంజలి, మమత లు సహకరించార న్నారు. వీరితోపాటు ప్రాజెక్టు సిబ్బంది,పాత్లోత్ రుప్లా నాయక్,బొడ్డు అవినాశ్ పాల్గొన్నారు.




## బోయిని వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి

### సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శ్రీమతి. శ్రీ.బోయిని పద్మావతి గురు చరణ్ గారి కుమార్తె దీపిక, కన్నయ్య ముదిరాజ్ ల వివాహం సదాశివపేట పట్టణ సమీపంలోని బుర్లే ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఇట్టి వివాహానికి పులిమామిడి రాజు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో అమ్మాయి మేనమామలు నల్ల రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, నల్ల సాయికుమార్, వినోద్, పి ఎమ్ ఆర్ యువసేన నాయకులు అనిల్ రాగం, చిన్న, గుణాకర్, తాలెల్మ రాము, పిట్టల రమేష్, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# గడపగడపకు తెలిపేందుకే ప్రజా ఆశీర్వాద యాత్ర





హైదరాబాద్, మార్చి 28, 2024: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజా ఆశీర్వాద యాత్ర ద్వారా ప్రతి ఒక్కరికి చైతన్య చేయడం జరుగుతుందని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్ర గురువారం చేవెళ్ల మండలంలోని పలు గ్రామాలలో కొనసాగింది. శంషాబాద్ లోని అమ్మపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆవరణలో ప్రారంభమైన ఈ యాత్ర అనేక ప్రాంతాల మీదుగా వికారాబాద్ జిల్లాలోకి ప్రవేశించింది **చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలోనూ యాత్ర..** ఈ ఏడు ఏండ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు గడప గడపకు తెలిసేవిధంగా చేయడం కోసమే ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించడం జరుగుతోందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడించారు.రాబోయేది బీజేపీ ప్రభుత్వం అని దీనికి ప్రతి ఒక్కరూ సైనిక శక్తిగా మారి బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని పలు సూచనాలు చేశారు. **బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం..** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఓటు వేసి మూడోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రి చేద్దామని పిలువునిచ్చారు.పది సంవత్సరాలలో బీఆర్ఎస్ తెలంగాణను అప్పులపాలు చేయగా,అధికారం కోసం కాంగ్రెస్ వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరవేసే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు ఈత బోధ చేశారు.



## సికింద్రాబాద్ జింఖానా మైదానంలో
# హునార్ మహోత్సవం ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ జింఖానా మైదానంలో హునార్ క్రాఫ్ట్, క్యూజన్ మ్యూజిక్ మహోత్సవం ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.. 28వ తేదీ నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మహోత్సవంలో దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాల నుండి ఎగుమతి చేసిన హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్ ప్రత్యేకమైన వివిధ రకాల ఉత్పత్తుల తో పాటు వివిధ దేశాలు రాష్ట్రాలకు చెందిన తిను బండారాలను వంటకాలను కూడా ఈ మహోత్సవంలో ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. అదేవి దంగా వివిధ రాష్ట్రాలకు చెందిన కళా ప్రదర్శన కూడా ఈ మహోత్సవంలో ప్రదర్శి ంచనున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్ర 11 గంటల వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని ఈ ప్రదర్శనకు వచ్చే వారంద రికీ ఉచిత ప్రవేశం ఉంటుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ సదా అవకా శాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరార



**ఇఫ్తార్** :ముషీరాబాద్ నియోజకవర్గం లోని బోలక్క పూర్ డివిజన్ లోని ఆశిర్ఖానాలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్, శాసనసభ్యులు మరియు సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్, నగర నాయకులు ఎం ఎన్ శ్రీనివాస్, బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్ మరియు భోలక్ పూర్ డివిజన్ ప్రెసిడెంట్ వై శ్రీనివాస్, ముషీరాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మొహమ్మద్ అలీ, అజయ్ ముదిరాజ్, శ్రీధర్ చారి, ముక్తా రుసేన్, శివ ముదిరాజ్, మీడియా ఇన్చార్జ్ ముచ్చకూర్తి ప్రభాకర్, ఎయిర్టెల్ రాజు, ఫిరోజ్ ఖాన్, రజనీకాంత్, వహీద్ అలీ, యజా హుస్సేన్, ముబారక్, సదా, మనోజ్, ఆరిఫ్ మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు:**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# ఐరన్ - క్యాల్షియం లోపంతో 70 శాతం మహిళలు బాధపడుతున్నారు

## -నిజాం కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం - ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ నర్మదా హెచ్.



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పేద, ధనిక అనే భేదం లేకుండా దేశవ్యాప్తంగా 70% మహిళలు ఐరన్, క్యాల్షియం లోపంతో బాధపడుతున్నారని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ నర్మద హెచ్ పేర్కొన్నారు. నిజాం కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో గురువారం నిజాం కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి .బీమా అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నర్మద. హెచ్ మాట్లాడుతూ ఇటీవల గ్రామాల్లో జరిపిన ఓ అధ్యయనం ప్రకారం నాలుగు పదుల వయస్సులోనే మహిళలు 80 ఏళ్ల వయసులో ఉన్నట్లుగా కనిపిస్తున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం ఒకవైపు ఐరన్ లోపం, మరోవైపు క్యాల్షియం, విటమిన్ లోపాల వల్ల మహిళలు రక్తహీనత, ఎముకల బలహీనత తదితర రోగాల బారిన పడుతున్నారన్నారు. అందువల్ల ఐరన్ అండ్ క్యాల్షియం సమృద్ధిగా లభించే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల మహిళలు ఆరోగ్యంగా ఉంటారని ఆమె సూచించారు. 12 ఏళ్ల నుంచి 22 సంవత్సరాల వయసు గల బాలికల ఆరోగ్యం పట్ల వారి కుటుంబాలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బాలికలకు అన్ని రకాల విటమిన్ లను సమృద్ధిగా అందించాల్సిన అవసరం ఉందన్నారు . 40 ఏళ్లు దాటిన ప్రతి మహిళ గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండడానికి మూడు దశల్లో వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. అలాగే రొమ్ము క్యాన్సర్ పరీక్షలను కూడా చేసుకోవాలని సూచించారు. జంక్ ఫుడ్ బేకరీ ఫుడ్ తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు శాతం విపరీతంగా పెరుగుతుందని అలాగే థైరాయిడ్, హార్మోన్స్ ఇన్ బ్యాలెన్స్, డయాబెటిస్ మొదలైన రోగాలు వస్తాయని అందువల్ల వీటికి దూరంగా ఉండాలని సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కోర్ట్ రిటైర్డ్ ప్రిన్సిపల్ జడ్జ్ ఉదయ గౌరీ మాట్లాడుతూ ... నీలో ఉన్న శక్తిని గమనించి నీవు కోరుకున్న రంగంలో అవకాశాలను వెతుక్కోవాలని విద్యార్థులను, మహిళలను కోరారు లక్ష్యం దిశగా శ్రమతో ముందుకు సాగినప్పుడు కోరుకున్న దాన్ని సాధించడం సులభం అవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ హై కోర్ట్ ప్లీడర్ షాజియా పర్వీన్ మాట్లాడుతూ... మహిళల్లో ఎంతో శక్తి దాగి ఉందని, పోరాడి ఎదగాలని కోరారు. పనితో పాటు కుటుంబ జీవితాన్ని సమతుల్యతతో సాగించాలన్నారు. నోవో స్పేస్ డైరెక్టర్ ఇంజనీర్ వి . చెన్నకేశ్వరి మాట్లాడుతూ.. లక్ష్యాలను ఎంచుకుని విశ్వాసంతో ముందుకు సాగినప్పుడే విజయం సాధించవచ్చునన్నారు. నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి . బీమా మాట్లాడుతూ ... కళాశాలలో నేడు బాలుర కంటే బాలికలే (60 శాతం) అధికంగా చదువుకుంటున్నారని చెప్పారు. మహిళలకు, బాలికలకు అవసరమైన వసతులు ఎప్పటికప్పుడు కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.నిజాం కళాశాల ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఎస్ . స్రవంతి మాట్లాడుతూ ... మహిళలు, బాలికల కోసం ప్రతి సంవత్సరం రెగ్యులర్ గా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ గీత, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రేణుక, డాక్టర్ బి మాధవి లతోపాటు మహిళా సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభను పురస్కరించుకొని నిజాం కళాశాలలో పనిచేస్తున్న ఆరుగురు మహిళా స్వీపర్లకు అతిథులు బహుమతులను ప్రధానం చేశారు.

# ఉమెన్స్ డే సందర్భంగా కిడ్స్ ఫ్యాషన్





బంజారా హిల్స్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ బంజారా హిల్స్ లో ఉమెన్స్ డే సందర్భంగా మై స్కూల్ ఇటలీ వారిచే నిర్వహించిన కిడ్స్ ఫ్యాషన్ లో స్కూల్లో చదువుతున్న పిల్లలతో పాటు వారి మదర్స్ కూడా ఎంతో ఉత్సాహంగా ఈ కిడ్స్ మామ్ ఫ్యాషన్ షోలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళభరణం కృష్ణమోహన రావు చేతుల మీదుగా బెస్ట్ మేకప్ ఆర్టిస్ట్ ఆఫ్ సౌత్ ఇండియా మేకవర్ అవార్డు ను విజయవాడకు చెందిన ఎస్వి మేక వర్డ్స డైరెక్టర్ నైనిక అందుకున్నారు ఈ కార్యక్రమం లో మోహనా కొప్పాక ఫర్ ఎవర్ ఆంధ్రప్రదేశ్ 2022 కి ఆద్యా శర్మ, పూజ్య శ్రేయన్ష్, జూహి చవాన్ లకు మరికొంత మంది చిన్నారులకు నైనిక మోడర్న్ మేకప్ పద్ధతిలో వివిధ మేకప్ లు చేసి అందరినీ ఆకట్టుకున్నారు ఈ సందర్భముగా మేకప్ ఆర్టిస్ట్ లకు ప్రత్యేక గుర్తింపు కల్పిస్తున్న ఎస్ బి ఎం ఎస్ డైరెక్టర్ మోక్ష మరియు బ్రహ్మశ్రీ రామ కృష్ణా చారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...

# సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్ పల్లిలో మ్యాక్స్ ఫ్యాషన్ స్టోర్ ప్రారంభం





హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మ్యాక్స్ ఫ్యాషన్ తమ 70వ స్టోర్ నగరంలోని సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్ పల్లిలోని త్రినిటీ మాల్ లో ప్రారంభించింది. విశాలమైన విస్తీర్ణం గల ఈ నూతన మ్యాక్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. అలాగే ఈ స్టోర్ సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్ పల్లి ఫ్యాషన్ వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా ఉంది. అందుబాటైన ధరలో తాము చెలించిన ధరకు అత్యాధునిక విలువని కలిగి ఉంది. కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్ ఫ్యాషన్ యాక్ససరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక గొప్ప షాపింగ్ అనుభవం కోసం మ్యాక్స్ స్టోర్ ను సందర్శించవచ్చు. ప్రత్యేకమైన ప్రారంభోత్సవ ఆఫర్ కింద రూ.4,999.. ఆ పైన షాపింగ్ చేసిన వారికి ఆకర్షణీయమైన బహుమతులు అందిస్తుంది. అంతేకాకుండా అతి తక్కువ ధర రూ.199 నుండి ఫ్యాషన్ దుస్తులును అందిస్తున్నదని మ్యాక్స్ ఫ్యాషన్ రీజినల్ బిజినెస్ హెడ్ ఏపీ అండ్ తెలంగాణ ఆనంద్ రామ్ పెద్దిరాజు తెలిపారు. కాబట్టి గొప్ప ఫ్యాషన్ షాపింగ్ అనుభవాన్ని ఆనందించడానికి ఇప్పుడే మ్యాక్స్ స్టోర్ ని సందర్శించండి.

# వైద్య పరమైన శ్రేష్ఠత ఆశ యొక్క కథ

## 9 గర్భస్రావాల నుండి ఆరోగ్యకరమైన శిశువు వరకు ఒక జంట ప్రయాణం

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తొమ్మిది సార్లు గర్భస్రావం ఆయిన తర్వాత, ఒక బిడ్డకు తల్లిదండ్రులైన జంట హృదయంలో తాండవించే ఆనందాన్ని మీరు ఊహించగలరా? పెళ్లయి దాదాపు ఏడు సంవత్సరాలు కావటం తో పాటుగా అప్పటి నుండి తల్లిదండ్రులు కావాలని ఆశపడుతున్న జంటకు సరిగ్గా అదే జరిగింది!మాతృత్వపు ప్రయాణం చాలా కష్టంగా ఉంటుంది. కొన్ని జంటలకు ఇది ఎంతో కష్టం, ఎదురుదెబ్బలతో నిండిన మార్గం. దురదృష్టం వెంటాడటంతో తొమ్మిది సార్లు గర్భస్రావము జరిగి ఇటీవల మా సంరక్షణలో ప్రవేశించిన జంటకు ఇది వాస్తవంగా మారింది. ఆక్సిజన్, పోషకాలు, రక్త ప్రవాహానికి సంబంధించిన కీలకమైన సరఫరాను అడ్డుకుంటుంది. ఇది చివరికి పిండం ఎదుగుదల కుంటుపడటానికి మరియు విషాదకరంగా, పిండం మృతి చెందటానికి దారితీస్తుంది.ఏడేళ్ల క్రితం వివాహం చేసుకున్న ఈ జంటకు మళ్లీ మళ్లీ గర్భం కోల్పోయిన చరిత్ర ఉంది. ఈ జంట లో భార్య కు పిసిఓఎస్ (పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్) సమస్య ఉంది. గర్భం దాల్చిన మొదటి త్రైమాసికంలోనే తొమ్మిది ముందస్తు అబార్షన్లను భరించింది, ఇవన్నీ గర్భం దాల్చిన ఎనిమిదవ వారానికి ముందు



జరిగాయి. గర్భధారణకు ముందే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటిథ్రాంబోటిక్ ఏజెంట్లను ప్రారంభించడం ఒక కీలకమైన దశగా నిరూపించబడింది. ఈ ప్రోయాక్టివ్ విధానం విజయవంతమైన గర్భధారణ అవకాశాలను గణనీయంగా మెరుగుపరిచింది.జంట యొక్క వైద్య చరిత్ర ను సమగ్రంగా పరిశీలించిన తరువాత , లక్షణాలను నిశితంగా పరిశీలించడం మరియు భార్య పరిస్థితిని సత్వరమే నిర్వహించడం చాలా ముఖ్యమైనవి. టెలికన్సల్టేషన్ ఈ కేసులో కీలక పాత్ర పోషించింది – ఇది వారికి నిపుణులైన వైద్యులతో తక్షణ సంప్రదింపులకు అవకాశం అందించింది, క్లిష్టమైన సమయాల్లో ఆసుపత్రి సందర్శనలతో సంబంధం ఉన్న ఒత్తిడి మరియు సంభావ్య జాప్యాలను ఇది తొలగిస్తుంది.ఈ కేసుతో తన అనుభవం గురించి ఒబెస్ట్రిక్స్ అండ్ గైనకాలజీ కన్సల్టెంట్ డాక్టర్ సుమన్ సింగ్ మాట్లాడుతూ, అప్లా పాజిటివిటీ కారణంగా 9 గర్భస్రావాలను ఎదుర్కొన్న ఈ జంటకు ఆశ, సహాయం విజయాన్ని అందించడం పరివర్తన వైద్య సంరక్షణ శక్తికి ఉదాహరణ. ఖచ్చితమైన మూల్యాంకనం, సమయానుకూల జోక్యం మరియు టెలికన్సల్టేషన్ ఉపయోగించడం ద్వారా, మేము వారి కేసు యొక్క సంక్లిష్టతలను నావిగేట్ చేయగలిగాము మరియు ప్రపంచంలోకి విలువైన కొత్త జీవితాన్ని స్వాగతించగలిగాము. ఇలాంటి క్షణాలు మనకు ప్రత్యేక హక్కు మరియు బాధ్యతను గుర్తు చేస్తాయి. మేము ఆరోగ్య సంరక్షణ ప్రదాతలుగా, హీలర్లుగా మరియు మద్దతు దారులుగా ఉంటాము అని అన్నారు

# మొబైల్ టాయిలెట్‌లను తొలగించడంలో మర్మమేమిటి..?

▶▶ తొలగించిన స్థానంలో వెంటనే ఏర్పాటు చేయాలి

▶▶ జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్



జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( మార్చి 28): జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంట చౌరస్తా వద్ద ఓ స్వచ్ఛంద సంస్థ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మొబైల్ టాయిలెట్‌లను రాత్రికిరాత్రే అక్కడి నుండి తరలించ డం మర్మమేమిటో తెలపాలని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్, ఉపాధ్యక్షుడు అంజద్ ఖాన్‌లు ఆరోపించారు. గురువారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ... ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో ప్రజల సౌకర్యం కోసం మొబైల్ టాయిలెట్‌లను ఏర్పాటు చేస్తే చడిచప్పుడు లేకుండా తొలగించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.మున్సిపాలిటీ అధికారులను వివరణ కోరిన సమాధానం చెప్పకపోవడం శోచనీయమన్నారు. ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతంలో మొబైల్ టాయిలెట్‌లను తొలగించడంతో తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని అన్నారు.తొలగించిన స్ధానంలో మున్సిఫల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని శాశ్వతంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలి వారు డిమాండ్ చేశారు. నిర్లక్షం వహిస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ గెలుపు ఖాయం



సికింద్రాబాద్ లోకసభ అభ్యర్థి టీ. పద్మారావు గౌడ్ విజయం ఖాయమని కే.ప్రసన్నా రామ్మూర్తి హైదరాబాద్ గ్రంధాలయ సంస్థ తెలంగాణ తొలి ఛైర్మెన్ పేర్కొన్నారు.ఉద్యమకారుడు విశ్వాస పాత్రుడు పద్మారా వు అని ఆమె అన్నారు.ఈ లోకసభ పరిధిలో బీ ఆర్ ఎస్ బలంగా ఉందని ఆమె అన్నారు.:
**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## వాహనాల తనిఖీలో లక్ష పదహారు వందలు లభ్యం సీజ్ చేసిన బోరబండ పోలీసులు

ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. ఎన్నికల కోడ్ నిబంధల మేరకు ఎస్ఆర్‌నగర్ ఏసీపి వెంకటరమణ ఆద్వర్యంలో బోరబండ పీఎస్ పరిధలోని హైటెక్‌సిటీ లేబర్ అడ్డ వద్ద పోలీసులు బుధవారం రాత్రి వాహనాల చెకింగ్ చేస్తున్న క్రమంలో వికారాబాద్ జిల్లా కొత్తపేట్ గ్రామముకు చెందిన గోవర్ధన్ రెడ్డి అ్క 09 ఊఖి 0914 నెంబర్ తో గల తన కారులో 1,01610 రూపాయలు తరలిస్తు పట్టుబడ్డాడు. డబ్బులకు సంబంధించిన తగు ఆధారాలు తను చూపకపోవడంతో పోలీసులు సీజ్ చేశారు. ఈ తనిఖీలో ఇన్‌స్పెక్టర్ వీర శేఖర్, అడ్మిన్ ఎస్సై నాగుల్ మీర , సిబ్బంది పాల్గొన్నారు.

## సాహిత్య విమర్శపై అధ్యయన శిబిరం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సాహిత్య విమర్శపై తెలంగాణ సారస్వత పరిషత్తు త్వరలో అధ్యయన శిబిరం నిర్వహిస్తుంది. ఆధునిక తెలుగు సాహిత్య రంగంలో విమర్శకు ఎంతో ప్రాధాన్యం ఉన్న దృష్ట్యా విమర్శ చేసే వారికి తగిన అవగాహన కల్పించడం కోసం ఈ శిబిరం నిర్వహించాలని నిర్ణయించినట్టు పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విమర్శ-విమర్శకుడు, విమర్శ రీతులు, ఆధునిక సాహిత్య విమర్శ వికాసం,వ్యాఖ్యానం, సమీక్ష,సాహిత్య చరిత్ర, పరిశోధన భేద సాదృశ్యాలు, విమర్శ ధోరణులు మొదలైన అంశాలపై ప్రముఖ సాహిత్య విమర్శకులు ప్రసంగాలు చేస్తారని,ఆసక్తి ఉన్నవారు వెంటనే 9603727234 వాట్సాప్ నెంబర్ కు తమ వివరాలు పంపి పేరు నమోదు చేసుకోవాలని పరిషత్తు అధ్యక్ష కార్యదర్శులు కోరారు.

# టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

▶▶ నిరుద్యోగులపై భారం మోపడం సరైనదికాదు

▶▶ ఏబీవీపీ రాష్ట్ర నాయకులు కందడి శ్రీరామ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 28): టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై అధిభారం పడుతుందని ,ప్రభుత్వం తక్షణమే టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందడి శ్రీరామ్ పేర్కొన్నారు.గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.గతంలో ఒక పేపర్ రాస్తే రూ. రెండు వందలు ,రెండు పేపర్లు రాస్తే రూ. మూడు వందలు ఉండేదని ,కాని ఇప్పుడు ఒక పేపర్ రాస్తే వేయి రూపాయాలు ,రెండు పేపర్లు రాస్తే రెండు వేలు ఫీజు పెట్టడం సరికాదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షల ఫీజులు తగ్గించి తక్కువ ఫీజుతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామని హామి ఇచ్చారని ,కానీ ఎన్నికల హామిలకు విరుద్ధంగా టెట్ పరీక్ష అధిక ఫీజు పెట్టడం ఎంత వరకు సమజసమని అన్నారు.లక్షలాధి మంది నిరుద్యోగులు టెట్ పరీక్షకు సన్నద్ధమవుతున్నారని ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధిక ఫీజులు కట్టి ,కోచింగ్ తీసుకొని పరీక్షల్లో అవకతవకల వల్ల నిరుద్యోగులు ఆర్థిక భారంతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.టెట్ పరీక్ష ఫీజు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో పాత ఫీజు తీసుకొవాలని అదేవిధంగా పరీక్ష సెంటర్లు కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య పెంచాలని దీని వల్ల నిరుద్యోగుల పట్ల ప్రయాణ భారం తగ్గుతుందని ,కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండాలని సూచించారు.

# మంచి అలవాట్లను అలవర్చుకోని ఉన్నతంగా ఎదగాలి

## –ఇంపాక్ట్ ట్రైనర్ మంద జనార్ధన్



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోని ఉన్నతంగా ఎదగాలని ఇంపాక్ట్ ట్రైనర్ మంద జనార్ధన్ అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడ్ మోడల్ స్కూల్ లో ఆయన ఆధ్వర్యంలో 8, 9 తరగతి విద్యార్థులకు మంచి అలవాటులను అలవర్చుకోవడం కోసం ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు ఉన్నతంగా ఏ విధంగా ఎదగాలి, విద్యార్థులకు ఉండాల్సిన లక్షణాలను వివరించారు. భవిష్యత్తు నిర్మాణంలో పాఠశాల దశ చాలా కీలకమని, పాఠశాల దశ నుండి విద్యార్థులు మంచి అలవాటులను అలవర్చుకోవాలని, విద్యార్థిగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని లక్ష్యం కోసం నిర్విరామంగా పనిచేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సామలేటి బుచ్చిబాబు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు పెళ్లిలలో హాజరైన జిల్లా జనసేన నాయకుడు : నరేష్ గౌడ్



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి ఫంక్షన్ హాల్ లో నర్సాపూర్ పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నూతన వధూవరులను మెదక్ జిల్లా జనసేన నాయకుడు కర్రె నరేష్ గౌడ్ పెళ్లిళ్లకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఆయన వెంట యువ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పుర్ర నర్సింలు




రాయపోల్ మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పుర్ర నర్సింలు మాదిగను నియమించినట్లు ఎమ్మార్పీఎస్ (మాదిగ రాజకీయ పోరాట సమితి) వ్యవస్థాపక అధ్యక్షులు బి. ఎన్ రమేష్ కుమార్ మాదిగ తెలిపారు.ఈ సందర్భంగా నర్సింలు కు గురువారం హైదరాబాద్ లో నియామక పత్రంను అందజేశారు.అనంతరం పుర్ర నర్సింలు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఎమ్మార్పీఎస్ లో పనిచేసిన తనను గుర్తించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ కుమార్ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నా పైన ఉంచిన నమ్మకాన్ని బాధ్యతతో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు పోతానని ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలందర్ని ఏకతాటి తెచ్చి ఏబిసిడి వర్గీకరణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని పేర్కొన్నారు.

# రఘునందన్ రావు ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

## –సిద్దిపేట జిల్లా బిజెపి ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం



రాయపోల్, మేజర్ న్యూస్. మాజీ ఎమ్మెల్యే బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని బిజెపి ఎస్సీ మోర్చ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా బిజెపి బిజెపి అధిష్టానం తనను గురువారం నియమించడం జరిగిందన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను కట్టబెట్టిన మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావుకు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి కి, ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శివకుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ పార్లమెంటులో బిజెపి జెండా ఎగురవేసేలా పార్టీ కార్యకర్తలతో సమిష్టిగా కృషి చేస్తానన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్



కొండపాక మేజర్ న్యూస్ : దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బందితో వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై పనితీరుపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమంలో భాగంగా పిల్లలందరికీ టీకాలను సమయంలోపల 100% అందించే విధంగా చూడాలని గర్భిణీ నమోదు దగ్గర నుంచి బసవంతవరకు సంరక్షణ చర్యలు చేపట్టారని ప్రార్థించారు అత్యంత ప్రమాదమైన గర్భిణీ లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ముందస్తు జాగ్రత్తలు తీసుకొని సలహాలు ఇవ్వాలని తెలిపారు ప్రజలకు టెలి మేడిసన్ ద్వారా అందించాలని ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని వారన్నారు ప్రజలలో సీజనల్ వ్యాధుల పైన ముఖ్యంగా వేసవికాలంలో వచ్చే వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు విధుల పట్ల నిర్లక్ష్య వాయిస్తే తప్పవని చెప్పాలి ముందుగా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలో గురించి అడిగి తెలుసుకున్నారు ఫార్మసీ కోరుకు వెళ్లి మందుల సరఫరా నిల్వరా రిజిస్టర్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సిబ్బంది పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: రేగోడు మండలంలోని పోచారం గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన సీనియర్ కార్యకర్త యాటకారి నర్సయ్య మరియు యువకుడు మామిడి మనోజ్ రెడ్డి కుటుంబాలను గురువారం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పరమర్శించారు . ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో మీ కుటుంబాలకు సహాయసహకారాలు అందిచడానికి నేనున్నానని భరోసానిచ్చారు. బిఆర్ఎస్ గ్రామా పార్టీ ధ్యక్షుడు బాలయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు వినోద్ కుమార్, తాజామాజీ సర్పంచులు సుంకె రమేశ్, నర్సింలు, సీనియర్ నాయకులు వట్ పల్లి వరం చైర్మన్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

## –ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుంది : రూరల్ సీఐ శ్రీను

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని రూరల్ సీఐ శ్రీను అన్నారు. గురువారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, సర్కిల్ పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు కలసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని, ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం నియమావళికి విరుద్ధంగా వ్యవహరించిన, అల్లర్లు, గొడవలకు పాల్పడిన వెంటనే గ్రామాల ప్రజలు యువకులు స్పందించి సీ విజిల్ యాప్ అప్లోడ్ చేయాలని సూచించారు.



# లారీ ఢీకొని యువకుడు మృతి

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : లారీ బైక్ ను ఢీకొని మృతి చెందిన సంఘటన సదాశివపేట జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా వైపు నుంచి జైరాబాద్ వైపు వెళ్తున్న లారీ నిజాంపూర్ వైపు నుంచి సదాశివపేటకు బైక్ పై వస్తున్న యువకుడిని ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు మృతుడు సదాశివపేట మండలం వెల్టూరు గ్రామస్తుడిగా గుర్తించారు.